## మూడు రోజులకు ఏర్పాటు

భూకంపం తర్వాత మొదటి 72 గంటలు క్లిష్టమైనవి. అందుకని ఆ మూడు రోజులకు సరిపడగా మీ కుటుంబానికి తగినంత ఆహారం, నీరు, యితర సౌకర్యాలు ఏర్పరచుకోండి. ఆ మూడు రోజులలో కరెంటు, గ్యాస్, నీటి సరఫరాల ఉండకపోవచ్చు కనుక జాగ్రత్త పడాలి. పోలీసులు, అత్యవసర ప్రజా సహాయక శాఖల వారు బిజీగా ఉంటారు. అందుకే ఆ పరిస్థితికి తగిన ఏర్పాటు స్వయంగా చూసుకోవాలి. ఈ క్రింది వాటి పట్ల జాగ్రత్త వహించండి.

✧ **ఆహారం** : 72 గంటలు లేదా ఒక వారానికి సరిపడాలి.

✧ **నీరు** : మనిషికి సరిపడగా నిలువ చేసుకోవాలి. అత్యవసర మందులు, అయోడిన్ టాబిలెట్స్, కోరిన్ బ్లీన్ ఉంచుకోవాలి. వాటిలో నీటిని శుభ్రపరుచుకొని వాడాలి.

✧ **ప్రథమ చికిత్స** : ప్రథమ చికిత్సకు అవసరమయిన మందులు, బ్యాండేజీలు, అంటు రోగ నివారణ మందులు ఉంచుకోవాలి.

✧ **అగ్నిమాపక సదుపాయాలు**:అత్యవసర అగ్ని మాపక ద్రవ్యాలు, వాహనాలు చేరువలో ఉండాలి. వారి పోన్ నంబర్లు దగ్గర భద్రంగా ఉంచుకోండి.

✧ **ట్రాన్సిస్టర్ : బ్యాటరీలు** : అత్యవసర సమాచారం , సూచనలు తెలుసకొనేటందుకు ట్రాన్సిస్టర్, బ్యాటరీలు దగ్గర ఉంచుకోవాలి.

✧ **అదనపు బొంతలు : దుప్పట్లు** : పడుకుకొనేందుకు అవసరమైన అదనపు బొంతలు, దుప్పట్లు ఉంచుకోండి.
గ్యాస్‌లీక్ లేకుండా జాగ్రత్త పడాలి. ఇళ్ళలో బొగ్గు వాడవద్దు.

✧ **ప్రత్యేక వస్తువులు** : కనీసం ఒక వారానికి సరిపడగా మందులు, ఆహారాది వస్తువులు, పిల్లలు, ముసలి వారికి అవసరమయే వస్తువులు, పెంపుడు జంతువుల ఆహారం దగ్గర ఉంచుకోవాలి. మరువవద్దు.

**మనం తయారుగా ఉన్నామా ?**


వివరాలకు :
భూకంప నష్ట తగ్గింపు కార్యక్రమ పథకం
కమిషనర్,
నగరపాలక సంస్థ,
విజయవాడ.
ఫోన్ : 2422400, 2421001, 2422380.


# భూకంపం




**మనం తయారుగా ఉన్నామా ?**

**ఈ కరపత్రంలోని అంశాలను జాగ్రత్తగా చదివి భూకంప ప్రమాదం నుంచి బయట పడండి.**

# భూకంపం
## ఇవాళే వస్తే?

మనం ఏం చేయాలి ? తయారుగా ఉన్నామా? ప్రధానంగా కొంత ప్రణాళిక, పథకం, ముందు ఆలోచన, ఇంటి నిర్మాణంలో జాగ్రత్తలు ఉన్నట్లయితే పరవాలేదు.




విజయవాడ - మ్యాప్

భూకంపం హఠాత్తుగా వస్తుంది. ఈ సూచనలు పాటించండి. ఎప్పుడు ఏం చేయాలి? భూకంపానికి ముందు భూకంపం తర్వాత ఆచరించవలసిన నియమాలని చదవండి. భూకంపాన్ని ఎదిరించే సన్నద్ధత సాదిద్దాం.




### భూకంపానికి ముందు

మీరూ, మీ కుటుంబ సభ్యులు ముందుగా సన్నద్ధులయి ఉండడాన్ని బట్టి భూకంప సమయంలోని అందరి భద్రత ఆధారపడి ఉంది. ఇందుకై కుటుంబ సభ్యులతో, ఇరుగు పొరుగు వారితో ఒక బృందాన్ని ఏర్పరిచి, భూకంపం గురించి జాగ్రత్తలు, చర్యలు గురించి అవగాహన పెంచుకోవాలి. అందుకు కొన్ని సూచనలు.

- ఆహారం, నీరు, టార్చిలైట్, బ్యాటరీరేడియో, బ్యాటరీలు, మందులు, ప్రథమచికిత్స పెట్టె, డబ్బు, బట్టలు దగ్గర ఉంచుకోండి.
- మీ ఇంటి గదులలో గట్టి గోడలు, బలమైన మేజాలు ఉన్న ప్రదేశాన్ని గుర్తించండి.
- భూకంపం వలన విడిపోవలసి వస్తే ఆ తర్వాత ఎక్కడ కలుసుకోవాలో ముందుగానే మీ కుటుంబ సభ్యులతో నిర్ణయించుకోండి.
- కిటికీలు, అద్దాలు, వేలాడే వస్తువులు, అగ్నిప్రమాద ప్రదేశాలలో పెద్దపెద్ద ఫరిచర్‌కు దూరంగా ఉండండి.
- కుటుంబ సభ్యులతో చర్చించి ఎక్కడ భద్రతతో ఉండగలరో నిర్ణయించుకోండి. ఇందుకు తగిన డ్రిల్లులు చేయండి.
- భూకంపం తర్వాత ఎక్కడ కలుసుకొవాలో స్నేహితుల్ని, బంధువుల్ని ముందుగానే అడిగి తెలుసుకోండి.
- ప్రథమ చికిత్స పద్ధతులు బాగా నేర్చుకోండి.
- సిలెండర్, నీటి ట్యాంక్, విద్యుత్ స్విచ్‌లు కట్టి వేయడం మరిచి పోకండి. గ్యాస్ సిలిండర్ లీక్ అవుతున్నదీ, లేనిది నిర్ధారించుకొని జాగ్రత్త పడండి.
- పైకప్పులు, గోడలు, పునాదులు భద్రంగా ఉన్నాయో లేదో పరీక్షించు కోండి. అవి భూకంప ప్రమాదాన్ని తట్టుకొనేలా చూసుకోండి.
- విద్యుత్తుతో పనిచేసే అన్ని పరికరాలను ఆపు చేసేయండి.
- ఇంటి నిర్మాణ నాణ్యాన్ని నిపుణులైన ఇంజనీర్ చే పరీక్షలు చేయించి తగిన మరమ్మతులు చేయించుకోండి.
- వాటర్ టాంక్‌లు బరువైన వేలాడే వస్తువుల పట్ల జాగరూకతతో ఉండండి. అద్దాలు, గాజుతలుపులకు దూరంగా ఉండండి.
- అగ్నికి అంటుకొనే ప్రమాదం ఉన్న వస్తువుల్ని జాగ్రత్తగా క్రిందుగా దాచేయండి.
- భూకంపం తర్వాత స్వయం సమృద్ధిగా ఉండేటట్లు మీరు, మీతోబాటు ఇరుగుపొరుగువారు జాగ్రత్తపడండి.

### భూకంప సమయంలో

- ఇంటిలో ఉంటే అలాగే ఉండండి. పెద్ద మేజా బల్ల క్రింద దాక్కోండి. మూల నిలవండి.
- ఇంటి బయట ఉన్నట్లయితే మైదాన ప్రదేశంలో ఉండండి. చెట్లు, భవనాలకు స్తంభాలకు దూరంగా ఉండండి.
- ఎత్తైన భవనంలో ఉన్నట్లయితే కిటికీలకు బయటి గోడలకు దూరంగా ఉండండి. లిఫ్ట్ వాడకండి. పెద్ద టేబుల్ క్రిందగా చేరండి.
- కారులో ప్రయాణం సాగిస్తుంటే వెంటనే కారును రోడ్డు ప్రక్కకు, చెట్లు, భవనాలు లేని సురక్షిత ప్రదేశంలో ఆపేయండి. కారులో సాధ్యమైనంత లోతుగా క్రిందకు కూర్చోండి.
- జన సమ్మర్దం ఉన్నచోట ఉంటే తొందర పడవద్దు. తొక్కిసలాట సృష్టించవద్దు. తలకు రక్షణ కల్పించుకోండి. చేతులు అడ్డుపెట్టుకోండి.

### భూకంపం తర్వాత

- ప్రాణాపాయ ప్రమాదం ఏర్పడితే తప్ప టెలిఫోన్ వాడవద్దు.

**భూకంపం తర్వాత యివి నిర్ధారించుకోండి.**

1. గ్యాస్, నీరు లీక్ అవుతున్నయా? లేదా? విద్యుత్ తీగలు తెగితే మరమ్మత్తులు అయాయా? లేదా? అవసరమైన సందర్భాలలో నిపుణులచే మరమ్మతులు చేయించాలి.
2. భవనానికి బీటలుగురించి పరీక్షించండి. పైకప్పు, పునాది, బాగున్నాయా లేదా తనిఖీ చేసుకోండి. సందర్భాన్ని బట్టి ప్రభుత్వ సహాయ బృందాల సహకారం తీసుకోండి.
3. అత్యవసరం అయితే తప్ప కారును వాడకండి. సహాయ బృందాలు రోడ్లపై హాయిగా సులభంగా తిరిగే అవకాశం యివ్వండి.
4. ముఖ్య సమాచారాన్ని, సూచనల్ని తెలుసుకొనేందుకు ట్రాన్సిస్టర్ వాడండి. వీలైతే టి.వి. ఛానల్ చూస్తుండండి.
5. అనంతరం భూకంపనలు వస్తాయేమో జాగ్రత్త పడండి.
6. ప్రశాంతంగా ఉండి యితరులకు చేయుత నివ్వండి.
7. ఇల్లు వదలి వస్తే ఎప్పుడు, ఎక్కడ, కలుసుకోవాలో సూచిస్తూ ఒక చీటి వ్రాసి ఉంచండి.